# ఆగస్టు 15, 2008

గీ. మిన్ను నిండెను చుక్కల వన్నెలెన్నొ:
బోసినవ్వుల గాంధి సొంపుల మొగమ్ము
గుండెపైన గులాబి దాగున్న నెహ్రూ
ఉక్కు దృక్కు సర్దార్ పటేల్ ఓరచూపు
శాంతిలేక నల్దెసలను గంతు బోసు
మధురగాత్రి సరోజని మృదులనేత్రి
అఖిల భారత దీక్షితుడౌ అజాదు
సింగమని పేరు గాంచిన టంగుటూరి;
పూజ్య గోఖలే, టాగోరు, పుణ్యజీవి
భగత్ సింగ్ వంటి మఱవదగని వారు
నింగి గననగు శృంగార శృంగములుగ
పసిమి కసరని నందన ప్రసవములుగ.
గీ. మనకు స్వాతంత్ర్య మమవస దినము కలిగె
నేటి వార్షికోత్సవమొ పూర్ణిమ కళలను;
కాలగతిలోని వైచిత్రిగద యదంత,
భారతాంబకు నిత్య శుభమ్ములగుత!
(శృంగము = కొమ్ము; కసరని = చలించని)

-- ఆచార్య వేమూరి వేంకట రామనాధం